2 లో..

## బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా ఆర్థిక సాయం








# ధాన్యం కొనుగోళ్లకు రంగం సిద్ధం



మెదక్, ఏప్రిల్ 17 :
యాసంగి ధాన్యం కొనుగోలు కోసం జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే కొనుగోలు కేంద్రాల స్థలాలను ఖరారు చేసి వాటిని వెంటనే ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలో ఈసారి 2,75,550 ఎకరాల్లో రైతులు వరి సాగు చేశారు. ఎకరాకు సగటున 24 నుంచి 25 క్వింటాళ్ళ దిగుబడి వస్తుందని అంచనా వేశారు. ఇందులో విత్తన పంట విస్తీర్ణం 50 వేల ఎకరాల పైచిలుకు ఉంటుంది. విత్తనపంట ఆయా కంపెనీలే కొనుగోలు చేస్తాయి. రైతులు తమ సొంత అవసరానికి ధాన్యాన్ని ఉంచుకొని మిగతావాటిని అమ్ముతారు. విత్తనపంట, రైతుల అవసరాలకు మినహాయించుకొని ధాన్యం, ప్రైవేట్ వ్యాపారులు కొనే ధాన్యం పోను సుమారు 3,67,776 మెట్రిక్ టన్నుల ధాన్యం రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకవస్తారని వ్యవసాయాధికారులు అంచనా వేశారు. ఈ ధాన్యం కొనుగోలుకు 318 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో 182, ఐకేపీ ఆధ్వర్యంలో 91, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో 37, హాకా ఆధ్వర్యంలో ఎనిమిది కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.



## భారతీ నగర్ అభివృద్ధి పనులపై కమిషనర్‌కు వినతి

రామచంద్రపురం (ప్రజాజ్యోతి):
భారతీ నగర్ డివిజన్ (111) మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, కొత్తగా ఏర్పడిన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీజనను కలిసి డివిజన్‌లోని పలు పెండింగ్ అభివృద్ధి పనులపై చర్చించారు. డివిజన్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, పనులను వేగవంతం చేయాలని ఆమె కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. ఎంఎంటీఎస్ – అన్నమయ్య..

మిగతా 3లో...

## ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

### అదనపు కలెక్టర్ మాధురి

మిగతా 5లో...

ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:
సంగారెడ్డి ,ఏప్రిల్ 17,2026 : జిల్లాలో రబి-యాసంగి సీజన్ ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎటువంటి ఆటంకాలు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి అధికారులను ఆదేశించారు...



# బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా ఆర్థిక సాయం


**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్17:** శివ్వంపేట మండల కేంద్రానికి సమీపంలోని బిక్య తండాకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త సభావత్ సర్దార్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని తండా వాసుల ద్వారా తెలుసుకున్న తాజా మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా, మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి రూ. 10,000 నగదు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆ కార్యకర్త కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తండా సర్పంచ్ విజయ్ నాయక్, ఉప సర్పంచ్ సుమన్ నాయక్, గ్రామ కమిటీ అధ్యక్షుడు మోహన్ నాయక్, సురేష్ నాయక్, లాలూ నాయక్, రాజేందర్ నాయక్ తదితర తండా వాసులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి తహసిల్దార్‌కే వినతి వత్రం సమర్పణ

## పిఆర్టియు అధ్యక్షుడు రామ్మోహన్రావు

**కల్హే ర్. 17.ఏప్రిల్. ప్రజా జ్యోతిః** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన మండల్ లోని పలు ఉద్యోగుల సంఘాలు మరియు నిరసన తెలుపుతూ. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం చూపుతున్న జాప్యాన్ని నిరసిస్తూ శుక్రవారం టీజీజాక్ ఆధ్వర్యంలో ఉపాధ్యా యులు నల్ల బ్యాడ్జిలను ధరించి కల్హేర్లో నిరసన చేపట్టారు. కల్హే ర్ మండలతహశీల్దార్ శివ శ్రీనివాస్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. పీఆర్టీయూ మండల అధ్యక్షులు రామ్మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ, గౌరవాధ్యక్షులు గోవర్ధన్, హెచ్ఎం సంజీవ్ కుమార్. పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

## న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలి

## తెలంగాణ ఉద్యోగుల జేఏసీ డిమాండ్-మధ్యాహ్న భోజన విరామ సమయంలో అధికారులకు వినతిపత్రాలు



**కొల్చారం (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 17:** రాష్ట్రంలో ఉద్యోగులకు సంబంధించిన దీర్ఘకాలికంగా అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టాక కొన్ని సమస్యలు పరిష్కారం అయ్యాయి. అయినప్పటికీ మిగతా ఎన్నో సమస్యలు అలాగే పెండింగ్‌లోనే ఉన్నాయి. ఇవే కాకుండా న్యాయబద్ధమైన డిమాండ్లు సైతం అమలుకు నోచుకోవడం లేదు. ఇదే విషయాన్ని వివిధ రూపాలలో సీఎస్, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అయినప్పటికీ వారి నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రాలేదు. దీంతోనే పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి, సెక్రటరీ జనరల్ వొడ్నాల రాజశేఖర్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నేడు భోజన విరామ సమయంలో డివిజన్, మండల కేంద్రాలలో ఆర్డీఓలకు, తహశీల్దార్లకు శు క్రవారం వినతిపత్రాలను ఇవ్వడం జరిగింది. ఇదే విషయాన్ని ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లాలని కోరడం జరిగింది.

**తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ(టీజీఈ జేఏసీ) ప్రధాన డిమాండ్లుః**

జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలు పరచాలి. రిటైరైన ఉద్యోగులకు పెండింగ్ బిల్స్ అన్నీ క్లియర్ చేయాలి. హెల్త్ కార్డులను తక్షణమే అమలు చేయాలి. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానంను పునరుద్ధరించాలి. 2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నోటిఫికేషన్ ఇచ్చి తరువాత నియామకమైన ఉద్యోగులకు ఓపీఎస్ అమలు చేయాలి. పెండింగ్ బిల్లులతో పాటుగా పెండింగ్ డీఏలను విడుదల చేయాలి. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలి. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి. ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు చేపట్టాలి. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి. ఈ కార్యక్రమంలో తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి జాల సిద్ధు, కొల్చారం మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, తపస్ నాయకులు మరియు టీజీ ఈ జాక్ నాయకులు పాల్గొన్నారు.

# కృషి ఉంటే.. 'డాక్టరేట్' సాధ్యమే

## - మైనారిటీ గురుకుల అధ్యాపకుడు బిక్షపతికి పీహెచ్‌డీ



**నర్సాపూర్ ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి):** పట్టుదలతో శ్రమిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని మైనారిటీ గురుకుల కళాశాల బోటనీ అధ్యాపకుడు 'కర్రోళ్ల బిక్షపతి' నిరూపించారు. సిద్ధిపేట జిల్లా ఐనాపూర్ గ్రామానికి చెందిన ఆయన.. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి వృక్షశాస్త్రంలో డాక్టరేట్ సాధించారు. ప్రొఫెసర్ కమలాకర్ పర్యవేక్షణలో 'అకలిఫా మలబారికా' మొక్కపై చేసిన పరిశోధనకు గాను ఆయనకు ఈ పట్టా లభించింది. వ్యవసాయ కూలీలైన తల్లిదండ్రుల కష్టాన్ని స్ఫూర్తిగా తీసుకున్న బిక్షపతి.. తెలుగు మీడియంలో చదువుతూనే పీజీలో వర్సిటీ టాపర్‌గా నిలిచారు. కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూనే పట్టుదలతో ఈ ఘనత సాధించడంపై కళాశాల ప్రిన్సిపాల్ కొండా మురళి గౌడ్, సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు. తన విజయానికి సహకరించిన ప్రొఫెసర్లు, కుటుంబ సభ్యులకు బిక్షపతి కృతజ్ఞతలు తెలిపారు. అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా సేవలు అందించడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# పీఆర్సీ నివేదిక వెంటనే అమలు చేయాలి

## CPS విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలి


## - పెండింగ్ బిల్లుల చెల్లింపు కోసంఏక మొత్తంగా రూ 10000 కోట్లు కేటాయించాలి

## RTSUTF మండల అధ్యక్షుడు నాగుల్ మీరా డిమాండ్

**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్17:** ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెన్షనర్లు తెలంగాణ రెండో పీఆర్సీ కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వం పీఆర్సీ గడువు పొడిగించకుండా, వెంటనే నివేదిక తెప్పించుకుని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి అమలు చేయాలని టీఎస్ యుటిఎఫ్ కౌడిపల్లి మండల అధ్యక్షుడు ఎాఖ. నాగుల్ మీరా డిమాండ్ చేశారు. పిఆర్సీ సిపిఎస్ రద్దు, పెండింగ్ డి ఏ లు, పెండింగ్ బిల్లులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, కేజీబీవీ, సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం బేసిక్ పే అమలు మొదలైన సమస్యల పరిష్కారానికి టీజీజేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా శుక్రవారం కౌడిపల్లి మండల కేంద్రంలో నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న టీఎస్ యుటిఎఫ్ కౌడిపల్లి మండల అధ్యక్షులు నాగుల్ మీరా మాట్లాడుతూ 2003 నుండి అమలు చేయాల్సిన తెలంగాణ రెండో పిఆర్సి ఇప్పటి వరకు అమలు కాలేదని, ప్రభుత్వం వెంటనే పిఆర్సి నివేదిక ను తెప్పించుకుని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి అమలు చేయాలని, అధికారంలోకి వచ్చిన వెంటనే సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేస్తామని మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీను అమలు చేయాలని, 2024 మార్చి నుండి రిటైర్ అయిన 12 వేలమంది ఉద్యోగులు, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన రిటైర్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, పెండింగ్ బిల్లుల కోసం ఏక మొత్తంగా రూ 10000 కోట్లు కేటాయించి పెండింగ్ బిల్లులు అన్నీ క్లియర్ చేయాలి డిమాండ్ చేశారు. జి పి ఎఫ్, సిపిఎస్ ఉపాధ్యాయుల డిఎ బకాయిలు విడుదల చేయాలని, బకాయి ఉన్న నాలుగు వాయిదాల డిఎ లను ప్రకటించాలని, హెల్త్ కార్డులపై నగదు రహిత వైద్యం అందించాలని, ఉపాధ్యాయుల సర్వీసు నిబంధనలను రూపొందించి పర్యవేక్షణ అధికారుల పదోన్నతులు చేపట్టాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యల పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నదని, ఆర్థిక భారం లేని సమస్యలను కూడా పరిష్కరించే ప్రయత్నం చేయడం లేదని విమర్శించారు. టెట్ అర్హత మార్కులు తగ్గించాలని కోరితే పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని, 2003 డిఎస్సీ టీచర్లకు పాత పెన్షన్ అమలు చేయాలని, కెజిబివి, సమగ్ర శిక్షా ఉద్యోగులకు బేసిక్ పే ఇవ్వాలని, మోడల్ స్కూల్స్, గురుకులాల ఉద్యోగులకు 010, హెల్త్ కార్డులు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మాణిక్యం, శేషగిరిరావు, జ్ఞాన ప్రకాష్, డాకియా, సర్దార్ ,రవీందర్ సందీప్ ,అశోక్ ,వేణు, మమతా, కల్పన తదితరులు పాల్గొన్నారు.



# బడి బాట కార్యక్రమం సింగీతం గ్రామంలో నిర్వహణ



ప్రధానోపాధ్యాయులు శివకుమార్, ఉపాధ్యాయులు రఘునాథరెడ్డి,యాదయ్య, మల్లేశం తదితరులు ఉన్నారు.

**రాయికోడ్ ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని సింగీతం గ్రామంలో శుక్రవారం బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న తల్లిదండ్రుల వద్దకే వెళ్లి,వారి పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని అవగాహన కల్పించారు. విద్యా ప్రాధాన్యతను గ్రామ ప్రజలకు వివరించి, ప్రతి పిల్లవాడిని పాఠశాలకు పంపాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ( ఎంఈఓ ) జి. నర్సింలు గారు, గ్రామ సర్పంచ్ శ్రావణి నిరంజన్, ఉప సర్పంచ్ మహేష్, జడ్పిహెచ్ఎస్ సింగీతం

# ప్రతిభకు వేదికగా 'సాధన



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి:** లలిత, ప్రదర్శన కళల విభాగం విద్యార్థుల ప్రతిభను ప్రతిష్ఠాత్మకంగా వెలికితీసే 'సాధన--2026' కార్యక్రమం శుక్రవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం డ్యాన్స్ స్టూడియోలో ఉత్సాహభరితంగా జరిగింది. స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ పరిధిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ కళాత్మక నైపుణ్యాలను అద్భుతంగా ఆవిష్కరించారు. సెమిస్టర్ చివరి ప్రాక్టికల్ పరీక్షలలో భాగంగా నిర్వహించిన ఈ ప్రదర్శనల్లో కర్ణాటక సంగీతం, భరతనాట్యం, కూచిపూడి, థియేటర్, లలిత కళలలోని మైనర్, ఓపెన్ ఎలెక్టివ్ కోర్సుల విద్యార్థులు పాల్గొన్నారు. వారు తమ అభ్యాసాన్ని ప్రతిబింబించేలా ఆకట్టుకునే ప్రదర్శనలతో ప్రేక్షకులను మెప్పించారు. కూచిపూడి విభాగానికి డాక్టర్ వై. లలిత సింధూరి, వైష్ణవి ప్రతివాది మార్గదర్శకత్వం వహించగా, భరతనాట్యం ప్రదర్శనలకు అంజు అరవింద్ శిక్షణ అందించారు. థియేటర్ ఆర్ట్స్ విభాగాన్ని డాక్టర్ శ్యామ్ ప్రకాష్ నాయకత్వం వహించగా, కర్ణాటక సంగీత విద్యార్థులకు మృదురవళి దర్భ మార్గనిర్దేశం చేశారు. మృదంగంపై చంద్రకాంత్, వయోలిన్‌పై వాసు అందించిన ప్రత్యక్ష సంగీతం కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చింది. ప్రతి ప్రదర్శనలో విద్యార్థుల శ్రమ, సృజనాత్మకత, భావ వ్యక్తీకరణ స్పష్టంగా కనిపించాయి. నాట్య కదలికలు, సంగీత రాగాలు, నాటక ప్రదర్శనలు ప్రేక్షకులను ముగ్ధులను చేశాయి. ముఖ్యంగా కూచిపూడి, భరతనాట్యం విభాగాల ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై అభినందనలు తెలిపారు. ప్రతిభను ప్రోత్సహిస్తూ, విద్యార్థుల కళాత్మక ఎదుగుదలకు 'సాధన--2026' వేదికగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, భారతీయ సంప్రదాయ కళలను సంరక్షించడంలో కీలక పాత్ర పోషిస్తాయని వారు పేర్కొన్నారు.

# టీఎస్ యూటీఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి



యూటీఫ్ నారాయణఖేడ్ డివిజన్ నాయకులు శ్రీరామ్ నాయక్, రవీందర్, దేవిసింగ్, రాములు, హనుమాన్లు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 17:** నారాయణఖేడ్ పట్టణంలోని టీఎస్ యూటీఫ్ ప్రాంతీయ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ 95వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షుడు అశోక్, జిల్లా ఉపాధ్యక్షుడు కాశీనాథ్ జాదవ్, జిల్లా కార్యదర్శి బి. ఏసప్ప హాజరై మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర్య సమరంలో చిన్న వయసులోనే అమరుడై యువతలో స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించిన మహానుభావుడు భగత్ సింగ్ అని కొనియాడారు. ఆయన ధైర్యం, పట్టుదల, స్వేచ్ఛ పట్ల ఉన్న తపన ప్రతి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్

# కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

**-కౌన్సిలర్ బానాపురం రాజు**



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి 17:** కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్నిస్థానిక యువత, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ బానాపురం రాజు అన్నారు. నారాయణఖేడ్ పట్టణంలోని సాహితీ కళాశాల భవన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎస్వీఎస్ టెక్నాలజీస్ కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థులు చదువుతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్వీఎస్ టెక్నాలజీస్ డైరెక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ..తమ సంస్థలో 45 రోజుల స్వల్పకాలిక కోర్సు ద్వారా కంప్యూటర్ అప్లికేషన్స్‌లో డిప్లమా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. నాణ్యమైన శిక్షణను అందించి విద్యార్థులను డిజిటల్ రంగంలో నిష్ణాతులుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు మధుసూదన్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, జైపాల్, మనోజ్ , మనోహర్, శ్యాంసన్ మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో టీజీఈజేఏసీ నిరసన




**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 17:** టీ.జీ.ఈ.జే.ఏ.సీ దశలవారీ పోరాట కార్యక్రమంలో భాగంగా నారాయణఖేడ్ మండలంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన చేపట్టారు. సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఉద్యోగుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, రెండో పీఆర్సీ నివేదికను అమలు చేసి 51 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరించాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజీఈజేఏసీ నాయకులు, ఉపాధ్యాయులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సాక్షిగా రాద్ధాంతం చేసింది దుర్గారెడ్డి

**-సర్పంచ్ ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోని దుర్గారెడ్డి**



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 17:** నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సాక్షిగా రాదంతం చేసింది బిఆర్ఎస్ నాయకుడు దుర్గారెడ్డి అని సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు, సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సమావేశంలో సర్పంచులకు కుర్చీలు వేయకుంటే అధికారులకు సమాచారం అందిస్తే సరిపోతుందని కానీ సమావేశమే ఆపాలని రాద్ధాంతాన్ని మొదలు పెట్టింది ఎవరని ఎమ్మెల్యే సునీత రెడ్డి వాదిస్తున్న వినకుండా సమావేశాన్ని ఆపి రాద్ధాంతం చేసింది. గాక అసత్య ప్రచారాలు చేయడం సరికాదని ఎమ్మెల్యే సునీత రెడ్డి ఇతర రాజకీయ పార్టీలన్న గౌరవమేనని ఉద్దేశపూర్వకంగా రాద్ధాంతం చేస్తే అది వేరేలా ఉంటుందని ఆయన మండిపడ్డారు. ఇటీవల జరిగిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల సమావేశంలో కుర్చీల వ్యవహారం వివాదానికి దారి తీసిన ఘటనపై . బీఆర్ఎస్ నాయకుడు దుర్గారెడ్డి కౌడిపల్లి స్థానిక సర్పంచ్ ప్రోటోకాల్ ప్రకారం సభాస్థలిపై కూర్చోవడం జీర్ణించుకోలేక సమావేశం ఆపి రాద్ధాంతం చేసి ఇప్పుడు అసత్య ప్రచారాలు చేయడం ఎంతవరకు సమంజసం అని మండిపడ్డారు. సమావేశంలో జరిగిన ఉద్రిక్త పరిస్థితులను పెద్దలు సర్దిచెప్పే ప్రయత్నం చేసినప్పటికీ, అసలు గొడవకు కారణం ఎవరు అన్నది అక్కడున్నవారికి మీ పార్టీ నాయకులకు తెలవదా అని అన్నారు. దుర్గారెడ్డి కావాలనే అసత్య ప్రచారాలు చేస్తున్నారని, సమావేశంలో జరిగిన వాస్తవాలు అందరికీ తెలుసని పలువురు . ఎమ్మెల్యే సునీత రెడ్డి సమక్షంలోనే ఈ ఘటన చోటుచేసుకున్న నేపథ్యంలో ఎమ్మెల్యే సునీత రెడ్డి మౌనం ఎందుకు వహించారు . రాద్ధాంతం ఆపాలని ఎవరికి సూచించారు అని అన్నారు. సభ మర్యాదలు నాకు కూడా తెలుసునని ఇతర పార్టీల సమావేశాలలో రాద్ధాంతం చేయడం తన నైజం కాదన్నారు. నేను కావాలని రాద్ధాంతం చేయాలనుకుంటే అది వేరే విధంగా ఉంటుందని హెచ్చరించారు. సభా సమావేశాలలో పెద్ద మనుషులు పెద్ద మనుషులుగా వ్యవహరించాలని సూచించారుద. అసత్య ప్రచారాలు మాని ఎవరి పని వాళ్లు చూసుకుంటే బాగుంటుందని తన అభిప్రాయం వ్యక్తం చేశారు. జరిగిన సంఘటనలో సొంత పార్టీ నాయకులే దుర్గారెడ్డిని చీదరించుకుంటున్నారని ఆయన తెలిపారు.

# నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి, ఏప్రిల్ 17:**
ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం టీ.జీ.ఈ.జే.ఏ.సీ పిలుపుమేరకు నారాయణఖేడ్ డివిజన్‌లో ఉద్యోగులు మధ్యాహ్న భోజన సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం సిర్గాపూర్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగిన నిరసన కార్యక్రమంలో టీ.ఎన్.జీ.ఓ నారాయణఖేడ్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ మిస్కిన్, పంచాయతీ కార్యదర్శుల ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె. రాజు, జిల్లా జాయింట్ కార్యదర్శి బాలు, జిల్లా ఈసీ సభ్యుడు జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే పీఆర్సీ అమలు చేయాలని, పెండింగ్ డీఏలు మరియు బిల్లులను ఒకే విడతలో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ఉద్యోగుల హెల్త్ స్కీమ్‌ను వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిర్గాపూర్ మండల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.




# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సబ్ కలెక్టర్‌కు జేఏసీ వినతి

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 17:**
తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతికి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంబంధించి వినతి పత్రం సమర్పించారు. రాష్ట్రంలో ఉద్యోగులకు సంబంధించిన అనేక దీర్ఘకాలిక సమస్యలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయని జేఏసీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, న్యాయబద్ధమైన డిమాండ్లను అమలు చేయాలని జేఏసీ రాష్ట్ర చైర్మన్ వి. లచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి వొడ్నాల రాజశేఖర్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా భోజన విరామ సమయంలో ఆర్డీవోలు, తహసీల్దార్లకు వినతి పత్రాలు అందజేసినట్లు తెలిపారు. జూన్ 2 నాటికి పీఆర్సీ అమలు చేయాలని, రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ ఇవ్వాలని, హెల్త్ కార్డుల తక్షణ అమలు చేయాలని, సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరణ చేయాలని, 2004 సెప్టెంబర్ 1కు ముందు నోటిఫికేషన్ పొందిన వారికి ఓపీఎస్ వర్తింపజేయాలని, పెండింగ్ డీఏల విడుదల చేయాలని, 61 ఏళ్లు నిండిన వీఆర్ఏల సమస్యల పరిష్కారించాలని, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సాధారణ బదిలీలు, సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ తహసీల్దార్ హసీనా బేగం, టీజీఈ జేఏసీ నాయకులు, తపస్ రాష్ట్ర బాధ్యులు చంద్రశేఖర్, జిల్లా బాధ్యులు చంద్రకాంత్, మండల అధ్యక్ష కార్యదర్శులు రతన్, కిరణ్, జగదీశ్, రంజిత్, రవి తదితరులు పాల్గొన్నారు.



# సంగారెడ్డి--అందోల్ సమస్యలపై కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:**
సంగారెడ్డి ,అందోల్ నియోజకవర్గాలకు సంబంధించిన పలు కీలక సమస్యలపై జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ గారు కలిసి వినతిపత్రం సమర్పించారు. అందోల్ ప్రాంత రైతుల సమస్యలపై మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ, సింగూర్ ప్రాజెక్టు నుంచి నీటి అసమాన పంపిణీ కారణంగా అందోల్ ప్రాంత రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గత రెండున్నర సంవత్సరాలుగా లెఫ్ట్ కాలువ ద్వారా ఒక్క చుక్క నీరు కూడా విడుదల కాలేదని, మరోవైపు దిగువ ప్రాంతాలు మరియు ఘనాపూర్ ఆయకట్టు ప్రాంతాలకు మాత్రం నీరు అందుతున్నదని తెలిపారు.సింగూర్ డ్యామ్‌లో తగినంత నీరు ఉన్నప్పటికీ "రిపేర్ పనులు" పేరుతో ఆలస్యం జరుగుతోందని విమర్శించారు. దీంతో పుల్కల్, అందోల్ మండలాల్లోని విస్తారమైన సాగుభూములు నీటి లేమితో నిర్జీవంగా మారుతున్నాయని పేర్కొన్నారు. గత రెండు యాసంగి సీజన్లలో రైతులు పంటలు వేయకుండా భూములను పాడుబడినట్టే ఉంచాల్సి వచ్చిందని తెలిపారు.ఇటీవల డ్యామ్ నీరు ముందస్తు సమాచారం లేకుండా విడుదల చేయడంతో పోచారం, ముద్దాయిపేట్, పుల్కల్, మిన్పూర్, ఈసాజీపేట్, గంగోజిపేట్ గ్రామాల్లో వరదలు సంభవించి వందల ఎకరాల పంటలు మునిగిపోయాయని చెప్పారు. అయినప్పటికీ బాధిత రైతులకు ఇప్పటివరకు పరిహారం అందలేదని అన్నారు.




**ప్రభుత్వానికి సూచనలు:**
రైతులకు "క్రాప్ హాలిడే" లేదా తగిన పరిహారం అందించాలి. కాలువలు, డ్యామ్ మరమ్మతు పనులను వేగవంతం చేయాలి వచ్చే సీజన్ నుంచి అందోల్ ప్రాంతానికి సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలి నష్టపోయిన రైతులకు తక్షణ సహాయం అందించాలి రైతుల సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని కలెక్టర్‌ని కోరారు.

**సంగారెడ్డి నియోజకవర్గ సమస్యలు:**
సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ నియోజకవర్గంలోని పలు పెండింగ్ పనుల వివరాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గిర్మాపూర్ సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్‌లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, దాని పరిష్కారానికి వెంటనే ≕ా ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరారు.వెంటనే స్పందించిన కలెక్టర్ ≕ా ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేస్తామని మీూా కి తెలిపారు..అలాగే నియోజకవర్గంలో కొనసాగుతున్న పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఇద్దరు నేతలు ప్రజా సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని త్వరిత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ని కోరారు.కార్యక్రమంలో నాయకులు జైపాల్ రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి,విజయ్ తదితరులు ఉన్నారు.

# మల్కాపూర్‌లో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**-రైతులకు మద్దతు ధరలు, బోనస్ ప్రకటన**

**-సర్పంచ్ ఆంజనేయులు గౌడ్**



**తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 17:**
తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం గ్రామ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు ప్రభుత్వ మద్దతు ధరలను వివరించారు.ఏ గ్రేడ్ వరి ధాన్యానికి క్వింటాల్‌కు రూ. 2389, సాధారణ ధాన్యానికి రూ. 2369 చెల్లించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా సన్న రకం వరి ధాన్యానికి అదనంగా రూ. 500 బోనస్ అందజేయనున్నట్లు వెల్లడించారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ ధాన్యాన్ని కేంద్రంలో విక్రయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ స్వామి, పాలకవర్గ సభ్యులు రేఖ నాగరాజు గౌడ్, జిన్న కృష్ణ, మన్నె తిరుపతి, హరిచంద్, వివో సంతోష్, అంగన్వాడీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# అర్హులకే 'ఇందిరమ్మ' ఇళ్లు: ఎమ్మెల్యే




**నర్సాపూర్, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి):**
నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. నియోజకవర్గానికి ప్రభుత్వం మంజూరు చేసిన 3,500 ఇళ్లలో, ఎమ్మెల్యే కోటా కింద 1400 ఇళ్ల నుంచి తొలి విడతగా శుక్రవారం 50 మంది లబ్ధిదారులకు ఇళ్ల పత్రాలను అందజేశారు. రాజకీయాలకు తావులేకుండా, ముఖ్యంగా పూరిగుడిసెలు, రేకుల షెడ్లలో ఉండేవారికే ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆమె స్పష్టం చేశారు. అలాగే ప్రజా సమస్యలను నేరుగా వినేందుకు ప్రతి శుక్రవారం నర్సాపూర్‌లోని తన నివాసంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని వెల్లడించారు. కార్యక్రమంలో సర్పంచులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కౌడిపల్లి సిహెచ్ సి హాస్పిటల్కు డయాలసిస్ సెంటర్ మంజూరు

**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 17:**
మండల కేంద్రంలో నూతనంగా ప్రారంభం కాబోతున్నసిహెచ్ సి హాస్పిటల్లో ఐదు పడకల డయాలసిస్ సెంటర్ కు తెలంగాణ ప్రభుత్వం ఆమోదం తెలపడం జరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జిల్లా అధికార ప్రతినిధి పట్లూరి శ్రీనివాసరావు తెలిపారు ఈ సందర్భంగా శ్రీనివాసరావు శుక్రవారం రోజున మాట్లాడుతూ ఆమోదం తెలిపిన తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ దామోదర రాజనర్సింహ గారికి ధన్యవాదాలు ధన్యవాదాలు తెలియజేశారు కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న రోగులకు సమీపంలోనే డయాలసిస్ అందుబాటులోకి రానున్నదని సెంటర్ కోసం శ్రమించిన కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి గారికి మండల ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ గారి చేతుల మీదుగా సి.హెచ్.సి మరియు డయాలసిస్ సెంటర్ ప్రారంభం కానున్నందుకు హర్షం వ్యక్తం చేశారు.

## సదాశివపేట మండలం వెల్టూర్ గ్రామంలో హిందూ సమ్మేళన సమితి




ఆధ్వర్యంలో హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ సర్వేశ్వరంబిక శివయోగి శివాచార్య శ్రీ శ్రీ శేషాద్రి మఠం పీఠాధిపతి, ముఖ్య వక్తగా శ్రీమతి భార్గవి కళ్యాణి , వక్తగా శ్రీ బొల్లి నర్సింలు మెదక్ విభాగ సహకార్యవా, వెల్టూర్ గ్రామ ప్రజలు, సదాశివపేట హిందూ సంఘాలు విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు పవన్ కుమార్ , సంఘం సభ్యులు. అందరూ కూడా అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గొల్లపల్లి అంగన్వాడి కేంద్రంలో నేడు వార్షికోత్సవం

### అంగన్వాడీ టీచర్ అరుణ

**కొండాపూర్ ప్రజా జ్యోతి :** కొండాపూర్ మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామ అంగన్వాడి కేంద్రంలో ఈరోజు వార్షికోత్సవ కార్యక్రమం ఉంటుందని గొల్లపల్లి అంగన్వాడి టీచర్ అరుణ తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి చిన్నారులతో పాటు వారి తల్లిదండ్రులు. గ్రామ పెద్దలు యువకులు అందరూ పాల్గొనాలని ఈ యొక్క వార్షికోత్సవ వేడుక కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని ఈ సందర్భంగా ఆమె కోరారు.



## శివ్వంపేట బగలాముఖి శక్తిపీఠంలో మాజీ డీజీపీ జితేంద్ర దంపతుల ప్రత్యేక పూజలు

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 17:**
దశమహావిద్యలలో అత్యున్నత స్థానం కలిగిన భగలాముఖి విద్యకు ప్రత్యేక విశిష్టత ఉంది.ఈ నేపథ్యంలో శివ్వంపేటలోని శ్రీ బగలాముఖీ శక్తిపీఠంలో అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ మాజీ డీజీపీ జితేంద్ర దంపతులు అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా ఆలయానికి చేరుకున్న వారు, క్షేత్రం చుట్టూ ఏర్పాటు చేసిన దశమహావిద్యల విశిష్టతను పరిశీలించారు.అలాగే 18 శక్తి పీఠాల ప్రాముఖ్యత,అవి ఎలా ఏర్పడ్డాయి,దేశవ్యాప్తంగా వాటి విస్తరణ వంటి విషయాలను భగలాముఖి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,అమ్మవారి ఉపాసకులు బ్రహ్మశ్రీ శాస్త్రుల వెంకటేశ్వర శర్మ వివరించారు.అనంతరం ప్రత్యేక పూజలలో భాగంగా జితేంద్ర దంపతులు అమ్మవారికి అభిషేకం, అర్చన నిర్వహించడంతో పాటు పసుపు కొమ్ములతో భగలాముఖి మహామంత్ర హోమం నిర్వహించారు.అనంతరం ఆలయం సమీపంలోని ధ్యాన మందిరంలో వ్యాస మహర్షి, దక్షిణామూర్తి,జగద్గురు ఆది శంకరాచార్యుల విగ్రహాలను దర్శించుకున్నారు.పూజలు ముగిసిన తరువాత లక్ష్మీ వెంకటేశ్వర శర్మ దంపతులు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పబ్బా మహేష్ గుప్తాతో కలిసి జితేంద్ర దంపతులను శాలువాలతో ఘనంగా సత్కరించి,తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్,సీఐ రంగా కృష్ణ,ఎస్ఐ మధుకర్ రెడ్డి,స్థానిక సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్,ఉప సర్పంచ్ మల్లేష్,మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్,అలాగే పలువురు నాయకులు మరియు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.



## రబి-యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

### అదనపు కలెక్టర్ మాధురి




**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:**
సంగారెడ్డి ,ఏప్రిల్ 17,2026 : జిల్లాలో రబి-యాసంగి సీజన్ ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎటువంటి ఆటంకాలు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏపీఎంలు, ప్యాక్స్ సెక్రటరీలు, వ్యవసాయ అధికారులు, పీపీసీ, ఐకేపీ సెంటర్ల ఇన్‌చార్జిలు, తూనికలు కొలతల శాఖ అధికారులు, రవాణా శాఖ అధికారులు, సహకార శాఖ అధికారులు,ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లు,ఇతర సంబంధిత శాఖల అధికారులతో కలిసి యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, నిర్వహణపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ .... జిల్లాలో 2025-26 రబీ సీజన్‌లో మొత్తం 2.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మార్కెట్‌కు వచ్చే అవకాశం ఉందని అంచనా వేసినట్లు తెలిపారు. ఇందులో దొడ్డురకం ధాన్యం 2 లక్షల మెట్రిక్ టన్నులు, సన్నరకం ధాన్యం 20 వేల మెట్రిక్ టన్నులు ఉండనున్నాయని వివరించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర ప్రకారం గ్రేడ్-ఏ రకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.2,389, కామన్ రకానికి రూ.2,369 నిర్ణయించినట్లు తెలిపారు. సన్నరకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.2,389, అదనంగా రూ.500 బోనస్ తో రూ . 2,889 లు , అందించనున్నట్లు తెలిపారు . రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల కోసం మొత్తం 226 కొనుగోలు కేంద్రాలు ప్రతిపాదించినట్లు వెల్లడించారు. వీటిలో ఐకేపీ ఆధ్వర్యంలో 97, ప్యాక్స్ ఆధ్వర్యంలో 97, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో 31, ఎఫ్‌పీవో ఆధ్వర్యంలో ఒక కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి కేంద్రంలో తార్పాలిన్లు, ఎలక్ట్రానిక్ తూకపు యంత్రాలు, తేమ కొలిచే మీటర్లు వంటి మౌలిక సదుపాయాలు సరిపడా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. సెంటర్ నిర్వాహకులు ప్రతిపాదించిన రైస్ మిల్లర్లకు మాత్రమే ధాన్యాన్ని లారీల ద్వారా తరలించాలని, సొంత రవాణా వాహనాలు ఉపయోగించరాదని స్పష్టం చేశారు. గతంలో తలెత్తిన లోటుపాట్లను సరిచేసుకుని ఈసారి పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించాలని అన్నారు. ఆన్లైన్ ట్యాబ్ నమోదు ప్రక్రియలో ఆలస్యం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులకు సీరియల్ నంబర్లు కేటాయించాలని పేర్కొన్నారు . అకాల వర్షాల సమయంలో ధాన్యాన్ని రక్షించే బాధ్యత సెంటర్ ఇన్‌చార్జిలదేనని హెచ్చరించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లర్లతో సమన్వయం చేసుకుని మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తాగునీరు, నీడ సౌకర్యాలు, తేమ పరీక్షలు, గన్ని బ్యాగుల సరఫరా వంటి అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ అంబాదాస్ రాజేశ్వర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్, పిడి డిఆర్డిఏ జ్యోతి, జిల్లా సహకార శాఖ కిరణ్ కుమార్, ఏ సి ఎస్ ఓ రాజేశ్వర్ , డిపిఎం లు, ఏపీఎంలు, ప్యాక్స్ సెక్రటరీ లు ,వ్యవసాయ అధికారులు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## తెలంగాణను అవమానించిన ఎంపీ వ్యాఖ్యలు సిగ్గుచేటు

### కాంగ్రెస్ నాయకులు ఆయిల్ రెడ్డి నర్సింహారెడ్డి



**కొండాపూర్ ప్రజా జ్యోతి :**
తెలంగాణపై పార్లమెంట్ వేదికగా బెంగళూరు ఎంపీ ఎస్ఎస్‌సీ సూర్య చేసిన అనుచిత వ్యాఖ్యలు తీవ్రంగా ఖండించదగ్గవని తెలంగాణ ఉద్యమకారుడు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత ఆయిల్ రెడ్డి నర్సింహారెడ్డి మండిపడ్డారు.తెలంగాణను ఇండియా-పాకిస్తాన్ విభజనతో పోల్చుతూ మాట్లాడడం ద్వారా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను అవమానించారని, తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన వెయ్యి మంది అమరుల త్యాగాలను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అని ఆయన అన్నారు.ఇలాంటి వ్యాఖ్యలు చేసిన ఎంపీకి తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వత్తాసు పలకడం మరింత దుర్మార్గమని పేర్కొన్నారు.తెలంగాణ గౌరవాన్ని కాపాడేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ఉద్యమకారులు, ప్రజలు ఒక్కటై పోరాడాలని ఆయిల్ రెడ్డి నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు.

## ఓటరు జాబితా సవరణపై ప్రత్యేక శిక్షణ శిబిరం. తహసిల్దార్ కే శివ శ్రీనివాస్



**కల్హే ర్.17.ఏప్రిల్. ప్రజా జ్యోతిః**
సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన కల్హే ర్ లో శుక్రవారం బూత్ లెవల్ ఆఫీసర్లు, రాజకీయ పార్టీల బిఎల్ఏ-2లకు ఎస్ ఐ.ఆర్.ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఓటరు నమోదు ప్రక్రియలో పారదర్శకత మార్పులు చేర్పుల సమయంలో అనుసరించాల్సిన పద్ధతుల గురించి అధికారులు వివరించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. తహశీల్దార్ శివశ్రీనివాస్, ట్రైనర్ చంద్రకాంత్ బూతులు ఆఫీసర్లు సిబ్బంది.పాల్గొన్నారు.

# భారతీ నగర్ అభివృద్ధి పనులపై కమిషనర్‌కు వినతి

**రామచంద్రపురం (ప్రజాజ్యోతి):** భారతీ నగర్ డివిజన్ (111) మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, కొత్తగా ఏర్పడిన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీజనను కలిసి డివిజన్‌లోని పలు పెండింగ్ అభివృద్ధి పనులపై చర్చించారు. డివిజన్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, పనులను వేగవంతం చేయాలని ఆమె కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. ఎంఎంటీఎస్ - అన్నమయ్య ఎన్‌క్లేవ్ రోడ్డు నిర్మాణానికి బడ్జెట్ కేటాయించి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. బాంబే కాలనీలో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ధరను నిర్ణయించి, దానిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని విన్నవించారు. అలాగే, పాత ఎంఐజీ స్పోర్ట్స్ ఫీల్డ్ టెండర్ ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. హెచ్‌ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ (ఎవీబొూదీ) పరిధిలోని పెండింగ్ పనులను, ముఖ్యంగా ఫెన్సింగ్ ఏరియా మరియు ఎంఐజీ కాలనీల్లోని యూజీడీ (ఖ+ఐ) పనులను త్వరగా పూర్తి చేయాలని విన్నవించారు. ఈ పనులపై కమిషనర్ సానుకూలంగా స్పందించారని, త్వరలోనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని సింధు ఆదర్శ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆడబిడ్డ పెళ్లికి అనంత్ రెడ్డి చేయూత

### చేయూత కి గ్రామస్తుల కృతజ్ఞతలు

**కొండాపూర్ ప్రజా జ్యోతి:** చేర్ల గోపులారం గ్రామానికి చెందిన పెద్దాపురం దేవయ్య -- స్వరూపల కుమార్తె బ్లేస్సి వివాహానికి గుంతపల్లి గ్రామ సర్పంచ్ పడమటి అనంత్ రెడ్డి తన సొంత నిధుల నుంచి రూ. 10,000/- ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పేదింటి ఆడబిడ్డ వివాహానికి పెద్దన్నగా నిలిచిన అనంత్ రెడ్డి సహకారం అందించడం కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పేదింటికి పెద్దన్నగా నిలిచారు... ఆడబిడ్డ పెళ్లికి ఆదుకున్నందుకు రుణపడి ఉంటాం" అని ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్ల గోపులారం గ్రామ పెద్దలు, యువకులు, అనంత్ రెడ్డి యువసేన నాయకులు పాల్గొని అనంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పేదల సంక్షేమానికి ఎప్పుడూ ముందుంటూ ఇలాంటి సహాయ కార్యక్రమాలు అందించడం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు.



# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న

### - ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి:** తిరుమల శ్రీవారిని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శుక్రవారం ఉదయం దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో ఆలయ పండితులు వేద ఆశీర్వచనం అందించారు. శ్రీవారి ఆశీస్సులతో పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆర్థిక అభ్యున్నతి సాధించాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తో పాటు సీనియర్ నాయకులు విజయ్ కుమార్, అశోక్, చంద్రశేఖర్, ఎమ్మెల్యే సోదరుడి కుమారుడు గూడెం సందీప్ రెడ్డి శ్రీవారిని దర్శించుకున్నారు.



# రామచంద్రాపురంలో ఘనంగా చలివేంద్రం ప్రారంభం

**రామచంద్రాపురం, ఏప్రిల్ 17 (2026):** వేసవి తాపాన్ని తట్టుకునేందుకు ప్రజల సౌకర్యార్థం 'సివిల్ ప్రొటెక్షన్ లీగల్ సర్వీసెస్' (జఆజఆశ్రీ ౢాతీశేవవ్శిఆశీఅ ౡావస్త్రుశ్రీ ౡావతీజఆఎవం) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఈరోజు రామచంద్రాపురంలో ఘనంగా ప్రారంభించారు. **ముఖ్య అతిథిగా స్టేట్ కన్వీనర్ :** ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సంస్థ స్టేట్ కన్వీనర్ షేక్ మహబూబ్ రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాజిక సేవా కార్యక్రమాల్లో సివిల్ ప్రొటెక్షన్ లీగల్ సర్వీసెస్ ఎప్పుడూ ముందుంటుందని, ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. **అబ్బు అలీ ఖురేషీ ఆధ్వర్యంలో:** సంగారెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ అబ్బు అలీ ఖురేషీ ఈ కార్యక్రమాన్ని



పర్యవేక్షించారు. ఆయనతో పాటు తెలంగాణ స్టేట్ ఆటో యూనియన్ వైస్ ప్రెసిడెంట్ షేక్ దస్తగిరి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. **సంస్థ లక్ష్యం:** నేషనల్ ప్రెసిడెంట్ సయ్యద్ అబ్దుల్ కరీం మరియు వ్యవస్థాపకులు చోటూ రాజ్‌భర్ నేతృత్వంలో నడుస్తున్న ఈ సంస్థ, కేవలం చట్టపరమైన సేవలే కాకుండా అన్నదానం, రేషన్ కిట్ల పంపిణీ వంటి అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ షేక్ దస్తగిరి, సంగారెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎస్ రవీందర్, రిపోర్టర్ నవీన్ సంస్థకు చెందిన వివిధ స్థాయిల ప్రతినిధులు, సభ్యులు మరియు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జాబితాలో తప్పులు లేకుండా చూడాలి

### -బి.ఎల్.ఓ శిక్షణలో సబ్ కలెక్టర్ ఉమాహారతి

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 17:** జనగణన సందర్భంగా బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ తిరిగి ఓటరు జాబితాను తప్పులు లేకుండా, సమగ్రంగా పరిశీలించాలని నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఎన్. ఉమాహారతి అన్నారు. శుక్రవారం ఖేడ్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బూత్ స్థాయి అధికారుల శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ..ఒకే ఇంటిలో నివసించే కుటుంబ సభ్యుల పేర్లు ఓటారు జాబితాలో వేర్వేరు చోట కాకుండా ఒకే చోట ఉండేలా చూడడం జనగణన ముఖ్య ఉద్దేశం అన్నారు. ఇంటింటి సర్వేకు వెళ్ళినప్పుడు మరణించిన వారి పేర్లను తొలగించడం, కొత్త ఓటర్లను చేర్చడం చేయాలి అన్నారు. కుటుంబ సభ్యులందరినీ ఒకే చోట గ్రూప్ చేసి మ్యాపింగ్ చేయాలి అన్నారు. 2026 నాటి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ. ఆర్) కు సంబంధించి మ్యాపింగ్, ఎనుమేరేషన్ మరియు అన్నెక్సుర్ తప్పకుండ నమోదు చేయాలి అన్నారు. మ్యాపింగ్ పూర్తయిన ఓటర్ల వివరాలను సేకరించడానికి అనెక్జర్ ను ఉపయోగించాలి అన్నారు. ఓటరు జాబితాలోని వివరాలు మరియు క్షేత్రస్థాయిలో ఉన్న ఓటర్ల వివరాలు సరిపోలితే వారిని అన్నెక్సుర్ 3 లో నమోదు చేయాలి అన్నారు. నెల రోజుల పాటు అత్యంత కీలకంగా ఇంటింటి తనిఖీ కార్యక్రమం నిర్వహించాలి అన్నారు. అనెక్జర్ 4 ఇది మ్యాపింగ్ కాని ఓటర్ల కోసం కేటాయించబడిందని, ఓటరు జాబితాలో పేరు ఉండి, క్షేత్రస్థాయిలో వారు మ్యాపింగ్ కాకపోతే (ఉదాహరణకు: ఇల్లు మారినవారు లేదా అందుబాటులో లేనివారు) వారి వివరాలను అన్నెక్సుర్ 4 ద్వారా సేకరించాలి అన్నారు. కొత్తగా ఓటరుగా నమోదు కావాల్సిన వారు లేదా అర్హత ఉండి జాబితాలో లేని వారి కోసం కూడా అన్నెక్సుర్ ను ఉపయోగించాలి అన్నారు. పకడ్బశీదిగా, పక్కాగా,ఎటువంటి పొరపాట్లు లేకుండా నెల రోజుల పాటు కార్యక్రమం కొనసాగించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హసీనా బేగం, నాయబ్ తహసీల్దార్ రాజు పాటిల్, గిర్ధావర్ మాధవరెడ్డి, శిక్షకులు భూమయ్య, నర్సింలు, బిఎల్‌ఓ లు,ఆయా పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.




# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కలెక్టర్‌కు వినతి

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 17:** రాష్ట్ర ఉద్యోగుల ప్రధాన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ ఉద్యోగుల సంఘం, తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా) నారాయణఖేడ్ డివిజన్ ఆధ్వర్యంలో శుక్రవారం సబ్ కలెక్టర్ ఉమా హారతికు వినతి పత్రం సమర్పించారు. ఈ సంధర్భంగా ట్రెసా బాద్యులు ఈశ్వర్ మాట్లాడుతూ.. ఈ నెల 7న జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పింఛన్ దారుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోరాట కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వారు తెలిపారు. పీఆర్‌సీ అమలు చేయాలని, పెండింగ్ బిల్లుల చెల్లించాలని, హౌస్ రెంట్ సబ్సిడీ సమస్యల పరిష్కరించాలని, సీపీఎస్ రద్దు చేయాలని, ఖాళీ ఉద్యోగాల భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పింఛన్ దారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా రెవెన్యూ శాఖకు సంబంధించిన పెండింగ్ సమస్యలు, వీఆర్‌ఏలు మరియు పూర్వ వీఆర్‌ఓల సమస్యలను కూడా పరిష్కరించాలని కోరారు. ఏప్రిల్ 17 నుంచి మే 5 వరకు పోరాట కార్యక్రమాలు కొనసాగనున్నట్లు తెలిపారు. ఈ లోగా ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రెసా బాధ్యులు రాజు పాటిల్, మాధవరెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



